




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

బుధవారం | 18 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08






# సూపర్ స్మార్ట్ సిటీగా నల్గొండ

**పేదలకు ఇబ్బంది కలుగనివ్వం**

**జిల్లా కేంద్రానికి గుండెకాయలా ప్రకాశం బజార్**

**పాత కలెక్టరేట్ స్థలంలోకి చిరు వ్యాపారులు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** నల్గొండను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా కేంద్రానికి గుండెకాయలా ఉన్న ప్రకాశం బజార్లో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 4 గంటల నుండే ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని లతీఫ్ సాబ్ గుట్ట, ప్రకాశం బజార్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ప్రకాశం బజార్లో ఫుట్ పాత్ పై చిరు వ్యాపారులు, పూలు, పండ్లు వ్యాపారాలు చేసుకునేవారు డివైడర్ మధ్యలో వాటిని ఏర్పాటు చేయడం ..మిగతా 2లో

## చదువుకుంటేనే భవిత

**నాణ్యతలో రాజీపడొద్దు**

**గిరిజన బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ**

**కలెక్టర్ బాదావత్ సంతోష్**



**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి :** అచ్చంపేట మండల పరిధిలోని ఐనోల్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా ..మిగతా 2లో

## విద్యతోనే సాధికారత

**ఆర్థిక స్వాలంబన సాధించాలి**

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి :** విద్యతోనే మహిళా సాధికారత, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హల్ లో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ- జిల్లా మహిళా ..మిగతా 2లో

## సేవాలాల్ మార్గం అనుసరణీయం

**సమస్త జీవకోటికి తల్లిగా అమ్మ భవాని**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**





**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** సంత్ సేవాలాల్ చూపిన మార్గం అందరికీ మార్గదర్శకమని ఆ బాటలో నడుద్దామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్ లో గిరిజన సంక్షేమ శాఖ, సేవాలాల్ జయంతి నిర్వహణ కమిటీ ..మిగతా 2లో



## వర్షాలతో రైతులు నష్టపోవద్దు

**అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి**

**అన్నదాతలు తమ పంటలను కాపాడుకోండి**

**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**జడ్చర్ల, అక్షిత న్యూస్ :** ఈనెలలో ఉరుములు మెరుపులు వడగళ్లతో కూడిన అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి నష్టపోకుండా ఉండటానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఏడాదిలో మొదటి అకాల వర్షాలు ..మిగతా 2లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## విద్యతోనే సాధికారత



**మొదటి పేజీ తరువాయి...**

సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి సరోజిని నాయుడు జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు,విద్య మహిళలకు జ్ఞానం, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తుంది. ఇది లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, సామాజిక వివక్షను, బాల్య వివాహాలను అరికట్టాలి. సరోజినీ నాయుడు మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళా చైతన్యం, సమగ్ర సాధికారత కోసం సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో మహిళలు చురుకైన పాత్ర పోషించి, రాణించాలని పిలుపునివ్వడం జరిగింది. విద్య, సమాన అవకాశాలు, ఆర్థిక స్వాలంబన (ఉపాధి), మరియు రాజకీయ నిర్ణయాధికారంలో భాగస్వామ్యం ద్వారానే మహిళలు నిజమైన అభివృద్ధిని, వ్యక్తిగత స్వేచ్ఛను సాధించగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, బాలల సంక్షేమ మండలి చైర్మన్ అశోక్ శ్యామల, డీపీఆరోఓ రషీద్,అధికారి బాల్ రాజ్, సీడీపీఓలు వెంకటమ్మ , రోజా,పార్వతి , సూపర్వైజర్లు ,అంగన్వాడీ టీచర్లు మరియు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వర్షాలతో రైతులు నష్టపోవద్దు



**మొదటి పేజీ తరువాయి...**

ఈనెల 22 న రాష్ట్రమంతటా ప్రారంభమైయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపత్యంలో మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ప్రజలను, రైతులను అప్రమత్తం చేసారు. ఫిబ్రవరి 22 న ఆదిలాబాద్ నుండి జగిత్యాల, మంచిర్యాల మీదుగా ములుగు వరకు ఉత్తర, తూర్పు తాలూకా ప్రాంతాల్లో చెదురుమదురుగా తుఫానులు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. అలాగే ఫిబ్రవరి 23,24 తేదీల్లో హైదరాబాద్, వరంగల్, సిద్దిపేట, ఖమ్మం, కరీంనగర్, సూర్యాపేట, భద్రాచలం వంటి నగరాలు, పట్టణాలతో సహా మొత్తం మధ్య, తూర్పు, దక్షిణ తాలూకాలో చెల్లా చెదురుగా తుఫానులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించారని చెప్పారు. కొన్ని చోట్ల వడగళ్ల వానలు వచ్చే అవకాశం కూడా ఉందని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం 20-40 మి.మీ వరకూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులు తాము ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నష్టపోకుండా చూసుకోవాలని హితవు చెప్పారు. తమ వ్యవసాయోత్పత్తులను కల్లాల్లో పెట్టుకున్న రైతులు అవి తడిచిపోకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను సమకూర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల్లో ఏవైనా మార్పులు ఉంటే వాటిని గురించి ఫిబ్రవరి 20న ప్రకటిస్తారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని అనిరుధ్ రెడ్డి కోరారు.

# సూపర్ స్మార్ట్ సిటీగా నల్గొండ

**మొదటి పేజీ తరువాయి...**

వల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలు సంభవిస్తున్నాయని చాలా రోజుల నుండి ప్రజలు తన దృష్టికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే డివైడర్లను తొలగించి అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునే సుమారు 60 నుండి 70 మంది పూలు, పండ్లు, ఇతర చిరు వ్యాపారుల దుకాణాలన్నింటిని జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలోకి తరలించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అక్కడ వ్యాపారాలు నిర్వహించుకునెందుకు అనువైన స్థలం ఉందని, అంతేకాక పార్కింగ్ కి ఇబ్బంది లేదని, ప్రస్తుతం ప్రకాశం బజార్లో 60 నుండి 70 మంది చిరు వ్యాపారులు ఫుట్పాత్ పై వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారని, అలాంటి వారందరిని గుర్తించి వారికి పాత కలెక్టర్ కార్యాలయ స్థలంలో వారి షాపు పరిమాణాలను బట్టి 50, 70, 100 గజాల స్థలాలను కేటాయిస్తామని మంత్రి తెలిపారు. పాత కలెక్టర్ కార్యాలయం స్థలంలో ప్రస్తుతం ఉన్న డీసీఎం పార్కింగ్ ను దేవరకొండ రోడ్ లోని హౌసింగ్ బోర్డ్ స్థలంలోకి తక్షణమే మార్చాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు.





ప్రకాశం బజార్ లోని డివైడర్లను జెసిబి లో సహాయంతో అప్పటికప్పుడే తొలగించే చర్యలను చేపట్టారు. సాయంత్రంలోగా డివైడర్ తొలగింపును పూర్తి చేయాలని, అదేవిధంగా పాత కలెక్టరేట్ స్థలంలో సీసీ వేయించి మార్కింగ్, లైనింగ్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రకాశం బజార్లో భూగర్భ ఎలక్ట్రిసిటీ తో పాటు, సిసి రోడ్డు కొత్తగా వేయిస్తామని, ఇకపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ రద్దీ లేకుండా ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి స్థానిక చిరు వ్యాపారులతో మాట్లాడారు. వ్యాపారాలు నిర్వహించుకునే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని, ముఖ్యంగా పేదలకు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వమని, అందరికీ షాపులను కేటాయించి ఉపాధి కల్పిస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా గులాం ఖాదర్ పండ్ల వ్యాపారి నుండి మంత్రి అప్పటికప్పుడే 30 వేల రూపాయలు చెల్లించి పండ్లను కొనుగోలు చేసి అందరికీ పంపిణీ చేశారు. ప్రకాశం బజార్లో సుమారు రోజు 10,000 మంది వ్యాపారం నిమిత్తం సందర్శిస్తుంటారని, గతంలో చిన్న వ్యాపారాలు, షాపులు ఉండేవని, ఎలాంటి రద్దీ ఉండేది కాదని జనాభా పెరగడం, వ్యాపారాలు పెరగడం వల్ల ప్రస్తుతం విపరీతమైన రద్దీ ఏర్పడి ట్రాఫిక్ తో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని డివైడర్ తొలగింపు, పూలు, పండ్ల వ్యాపారాలు, చిరు వ్యాపారులను పాత కలెక్టరేట్ కార్యాలయం స్థలంలోకి తరలించాలని చేపట్టినట్టు మంత్రి వెల్లడించారు. పేదవారికి ఎప్పుడు తాను సహాయం చేస్తానని, పేదల పక్షాన ఉంటానని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, ట్రాన్స్కో, మున్సిపల్, తదితర అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# చదువుకుంటేనే భవిత

**మొదటి పేజీ తరువాయి...**

తనిఖీ చేసి, వసతులు, భోజన నాణ్యత, మరియు పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆరా తీసి, నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించా లని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని మాట్లాడుతూ..... రానున్న పదవ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాలికలను సంసిద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. 100% ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవు తుందని ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా విద్యావంతురాలు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం



పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేసుకొని విద్యలో రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థినులకు సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల గణిత, ఆంగ్ల సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

## సేవాలాల్ మార్గం అనుసరణీయం





**మొదటి పేజీ తరువాయి...**

సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సద్గురు సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో మనమందరం నడుద్దామని పిలుపునిచ్చారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని, బంజారా సమాజాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. భారతీయ సామాజిక సంఘసంస్కర్తగా ఆయన ప్రసిద్ధి చెందారని తెలిపారు. గిరిజనులు విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలను కలిగి ఉంటారని, సమస్త జీవకోటికి మాతృరూపం తల్లిగా వెలసిన అమ్మ భవానిని పూజించాలని ఆయన బోధించారన్నారు. హింస పాపమని, మత్తు, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించిన మహనీయుడన్నారు. సంత్ సేవాలాల్ కేవలం బంజారాలకే కాకుండా యావత్ ప్రజలందరికీ ఆదర్శ పురుషుడిగా ఆచరణీయ మార్గాన్ని అనుసరించారని పేర్కొన్నారు. మహానుభావులు ఇచ్చిన స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో బంజారా భవన్, సేవాలాల్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, బంజారా పెద్దలు, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్‌లో ట్రైనీ అధికారుల బృందం




**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** ఎంసిహెచ్ ఆర్ డిలో శిక్షణ పొందుతున్న 60 మంది గ్రూప్?1 ట్రైనీ అధికారులు బృందం రెండు రోజుల ( ఫిబ్రవరి 17, 18) క్షేత్ర స్థాయి పర్యటనా శిక్షణ నిమిత్తం మంగళ వారం మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా గ్రామాలను సందర్శించి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను,గ్రామాల ప్రగతిని తెలుసుకోనున్నారు. తొలుత గ్రూప్ 1 అధికారుల శిక్షణా బృందం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ట్రైనీ అధికారులను స్వాగతిస్తూ వారిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, భౌగోళిక, జనాభా వివరాలను వారికి వివరించారు. వలస కూలీలకు ప్రసిద్ధి చెందిన మహబూబ్ నగర్ జిల్లా గత కొన్నేళ్లలో సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమల రంగాల్లో మంచి అభివృద్ధి సాధించిందని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గత కొంత కాలంగా విద్యా, వైద్య రంగాల్లో అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, న్యాయశాఖలతో పాటు ఇతర కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో ఐఐఐటి ఏర్పడిందని, దీనికి ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఐఐఐటి విద్యా సంస్థ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. దీనితోపాటు జిల్లాలో అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యను



అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయని, ఇది మంచి సంకేతమని అన్నారు.

జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల,



ఒక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాయి, దీనితోపాటు త్వరలో ఒక 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా ప్రజలకు అత్యుత్తమ ఆధునిక వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో రానుందన్నారు.

శాంతి భద్రతల పరంగా చూసుకుంటే జిల్లాలో ప్రజలు మతసామరస్యంతో ప్రశాంతంగా ఉంటారని తెలిపారు. పోలీస్ వ్యవస్థ కట్టుదిట్టంగా శాంతిభద్రతలను కాపాడేందుకు అనునిత్యం సిద్ధంగా ఉందని అన్నారు.

ఈ సందర్భంగా ట్రైనీ అధికారులకు కలెక్టర్ సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల సేవ కొరకై ఉన్నదని అన్నారు. “మీరు ప్రజల సేవకులుగా భావించాలి, అధికారులుగా కాదు” అని సూచించారు. సమాజంలోని పేదలు , బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. శిక్షణ సమయంలో కొత్త విషయాలు నేర్చుకుంటూ సమాజం పట్ల పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు.

ట్రైనీ అధికారులు గ్రామాల సందర్శన శిక్షణ కార్యక్రమంలో భాగంగా గండీడ్, నవాబ్ పేట్, చిన్న చింతకుంట, అడ్డాకల్, కౌకుంట్ల మండలాల్లోని కొన్ని గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి జీవన స్థితిగతులను, వారికి అందుతున్న ప్రభుత్వ సేవల గురించి తెలుసుకుంటారు అధికారులు తెలిపారు.

60 మంది ట్రైనీ అధికారుల్లో, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు, ట్రైనీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు, ట్రైనీ కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, ట్రైనీ మున్సిపల్ కమిషనర్లు, ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్డీఏ నరసింహులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సిద్ధార్థ బర్త్ డే సంబరాలు

**ఘనంగా యువనేత నల్లమోతు సిద్ధార్థ పుట్టినరోజు వేడుకలు**

**కేక్ కట్ చేసి తినిపించిన భాస్కర్ రావు**

**ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ పుట్టినరోజు వేడుకలు మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తన తనయుడు సిద్ధార్థకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి సిద్ధార్థకు తినిపించారు. సిద్ధార్థ పుట్టినరోజు సందర్భంగా మిర్యాలగూడలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. అనంతరం యువజన నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు రక్తదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ దినేష్, షోయబ్ లు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** అప్పాయి పల్లి గ్రామ నివాసి అతినారపు శంకర్ వయసు 45 అనారోగ్యం తో చనిపోయారు చనిపోయిన విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు వారి నివాసనికి వెళ్లి 7500/-ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈకార్యక్రమం లో సర్పంచు విజయ-కృష్ణ, ఉపసర్పంచ్ వెంకటయ్య 1వ వార్డు మెంబెర్ ఇందిర ఎల్లస్వామి కృష్ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగిలి నిరంజన్ మార్గం పర్వతాలు గంజి భాస్కర్ నరేష్ రాంచంధర్ కొరపాలా వెంకటేష్ సంగి శెట్టి క్రిష్ణయ్య మొగుళ్ళ కుర్మయ్య రామావత్ చందర్ శ్రీహరి రవీంద్రచారీ దేవేందర్ తదితరులు పాల్గొని వారి కుటుంబానికి అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది .

## తెలంగాణ భవన్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**వేడుకలలో పాల్గొన్న కేటీఆర్,హరీష్ రావ్, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు**

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి కేసీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియ జేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు.ఈ వేడుకలలో మాజీ మంత్రులు మహమూద్ అలీ,తలసాని శ్రీనివాస్ యాదవ్,జగదీష్



రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,కొప్పుల ఈశ్వర్,లక్ష్మా రెడ్డి, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**నడిగూడెం, అక్షిత న్యూస్:** మండల వ్యాప్తంగా కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల సాయిబాబా మందిరంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కెసిఆర్ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కెసిఆర్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ..స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా 12 ఏళ్ల శాంతియుత మార్గంలో అలుపెరుగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టి ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి కరువు నేలను సిరుల తెలంగాణగా మార్చి దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థాయిలో నిలిపారని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తప్పకుండా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్ల నర్సిరెడ్డి, కరివిరాల సర్పంచ్ మారోజు పార్వతమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ కార్యదర్శి కాసాని సతీష్ యూత్ నాయకులు మేకల వీరబాబు వార్డు సభ్యులు దున్న మనీషా, పోలబోయిన విజయ కాసాని శైలజ, టిఆర్ఎస్ నాయకులు అనంతల ఆంజనేయులు దున్న సుధాకర్ నూనె నాగన్న అనంతల మహేష్ పోలంపల్లి వెంకన్న బెల్లం శ్రీనివాస్ వల్లెప్ శ్రీనివాస్ ఆర్ఎంపి సైదులు నక్క సైదులు ఎస్ కే జలీల్ కురాకుల కృష్ణమూర్తి మేకల గంగరాజు, కాసాని ఉపేందర్ దున్నా రవి ఆయా గ్రామాల వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల నాయకులు ,పార్టీ కార్యకర్తలు మురళీకృష్ణ ఎస్ కే జానీ తంగెళ్ళ మహేష్ మండల అనిల్ బదుగుల వెంకటేష్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్‌కి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పుష్పగుచ్ఛంతో స్వాగతం



**నాగర్ కర్నూల్, అక్షిత న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మద్దిమడుగు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్ కి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### షీ టీమ్ పోలీసులు



**నారాయణ పేట, అక్షిత ప్రతినిధి:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ పోలీసులు సూచించారు. మంగళవారం రోజు గుండుమల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో× విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, కవిత లు మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా

అపరిచిత వ్యక్తుల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదురైనప్పటికీ వెంటనే షి టీమ్ పోలీసులకు లేదా టి-సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ఎవరైనా తెలిసిన వారైనా సరే బైక్ పై లిఫ్ట్ ఇస్తానంటే అమ్మాయిలు వెళ్లరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు అలాగే సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు ఎవరైనా ర్యాగింగ్ లేదా ఈవ్ టీజింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వేధింపులకు గురైన విద్యార్థులు షీ టీమ్ సెల్ నం: 8712670398 కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని, సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ఫోటోలు అప్లోడ్ చేయడంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు ఫోటోలను దుర్వినియోగం చేసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. విద్యార్థి దశ నుంచే చదువుపై దృష్టి పెట్టాలని, ప్రతిరోజూ క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. క్రీడలు ఆడడం వల్ల శారీరకంగా,మానసికంగా దృఢత్వం పెరుగుతుందని, లీడర్షిప్ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు చేనప్ప,జ్యోతి, కవిత,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబుకు అభినందనల వెల్లువ

**చైర్ పర్సన్ ను సన్మానించేదుకు పోటెత్తుతున్న కోదాడ పట్టణ వాసులు**

**అభిమానులు నాయకులు పార్టీ కార్యకర్తలతో కోలాహలంగా ఎర్నేని నివాసం**

**అందరి అభిమానానికి రుణపడి ఉంటా... ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**





**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేసిన ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు దంపతులను తాజా కౌన్సిలర్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు, కార్యకర్తలు అభిమానులు, పలు సంఘాల నాయకులు , బంధువులు మిత్రులు అభినందించేదుకు ఎర్నేని నివాసానికి భారీగా తరలివస్తున్నారు. శాలువాలు పూలదండలు బొకేలతో ఎర్నేని దంపతులను ఘనంగా సన్మానించారు.పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధుమిత్రులతో ఎర్నేని నివాసం సందడిగా మారింది. ఈ సందర్భంగా ఎర్నేని దంపతులు మాట్లాడుతూ కోదాడ పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు ఎమ్మెల్యే పద్మావతి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతోనే చైర్ పర్సన్ పదవి పొందామని కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు కాగా ఎర్నేని కుసుమ బాబు చైర్ పర్సన్ గా ప్రమాణస్వీకారం చేయడం పట్ల పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ అపార రాజకీయ అనుభవం ఉన్న ఎర్నేని మున్సిపల్ చైర్మన్ గా ఎంపిక కావడం ఎంతో అభినందనీయం అన్నారు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చైర్పర్సన్ పదవికి వన్నె తేవాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అల్తాఫ్ హుస్సేన్ మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ ,రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమాదేవి మున్సిపల్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ శారద ,మున్సిపల్ డి ఈ సాయి లక్ష్మి,, మున్సిపల్ కౌన్సిలర్స్ సామినేని రజిని నరేష్, కొల్లా కోటిరెడ్డి, కందుల చంద్రయ్య ,షాబుద్దీన్ , వంగూరి గోపి, వివిధ పార్టీల సీనియర్ నాయకులు హుజూర్నగర్ మాజీ మండల అధ్యక్షులు సాముల శివారెడ్డి, ముత్తినేని సైదేశ్వర రావు, కనగాల రాధాకృష్ణ రావెళ్ల కృష్ణారావు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దేశంలోనే తెలంగాణకు గుర్తింపును తెచ్చిన మహనీయుడు కేసీఆర్

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

**షాద్ నగర్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**సర్కార్ దవాఖానాలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**




**షాద్నగర్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు, అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని నడిపి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా తీర్చిదిద్దిన, మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ కొనియాడారు. కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని షాద్ నగర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడంతో పాటు దశాబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయుడు, గొప్ప పరిపాలకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, హరితహారం, కేసిఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడిచిన నేటికీ కేసీఆర్ ని తలచుకుంటున్నారని, ఆయన పాలన తీరును మర్చిపోలేకపోతున్నారని చెప్పారు. దేవుడి ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు బ్రతికి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు తినిపించారు. కార్యాలయం ఆవరణలో సంబరాలు జరుపుకున్నారు. మహిళా కార్యకర్తలు సైతం ఉత్సాహంగా పాల్గొని కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం కార్యాలయావరణంలో మొక్కలను నాటారు. షాద్ నగర్ సర్కార్ దవాఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కేసీఆర్ జన్మదినమే ఓ పండుగ వాతావరణాన్ని తలపించిందని పలువురు నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, మాజీ కార్పోరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, రాజ్యలక్ష్మి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్. నటరాజన్, నియోజకవర్గంలోని ప్రధాన నేతలు, కార్యకర్తలు, నూతన కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 73వ జన్మదిన వేడుకలు

**తెలంగాణ సాధన చారిత్రాత్మక విజయం**

**ఆంధ్ర వలస పాలనకు ముగింపు పలికిన మహనేత కేసిఆర్**

**నిరాహార దీక్షలతో దేశ దృష్టిని ఆకర్షించిన ఉద్యమ సారథి**

**సంక్షేమం అభివృద్ధితో తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన పాలన**

**బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య**



**నాగారం అక్షిత న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో అపార త్యాగస్ఫూర్తి, అంచలంచెల దీక్షతో ముందుండి పోరాడి ఆంధ్ర వలస పాలకుల ఆధిపత్యం నుండి తెలంగాణను విముక్తి చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 73వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య విశ్లేషణాత్మకంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఒక రాజకీయ సంఘటన మాత్రమే కాదని, అది దశాబ్దాలుగా అణచివేతకు గురైన ప్రాంత ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి లభించిన చారిత్రాత్మక విజయమని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చేసిన సేవలను స్మరించుకుంటూ ఉమ్మడి రాష్ట్ర పాలనలో తెలంగాణకు సాగునీరు, ఉద్యోగాలు బడ్జెట్ కేటాయింపులు, పరిశ్రమల స్థాపన వంటి అంశాల్లో తీవ్రమైన అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. ఆ పరిస్థితుల్లో ప్రజల ఆవేదనను ఉద్యమ జ్వాలగా మార్చి, దాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దిన మహనేత కెసిఆర్ అని కొనియాడారు. నిరాహార దీక్షలతో దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించి, పార్లమెంట్ వరకు తెలంగాణ స్వరాన్ని వినిపించిన మహా గొప్ప నాయకుడని తెలిపారు. బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు పొదిల రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన అనంతరం ఆయన పాలనలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణను అన్ని విధాలుగా బలోపేతం చేశాయని తెలిపారు. రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలతో రైతాంగానికి అండగా నిలిచారని, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించారని తెలిపారు. భారీ సాగునీటి ప్రాజెక్టులకు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని అన్నారు. పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్య రంగాల్లో తీసుకున్న నిర్ణయం తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టారని కొనియాడారు. బిఆర్ఎస్ మండల నాయకులు గుండగాని అంబయ్య మాట్లాడుతూ తెలంగాణ సకల సంపదను కాపాడి, భవిష్యత్తు తరాలకు సుస్థిర అభివృద్ధి దిశగా పునాదులు వేసిన ఘన చరిత్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అని తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రత్యేకగా పిలిచిర ఆయన సేవలను ఈ జన్మ దినోత్సవ సందర్భంగా మరింత గౌరవంగా స్మరించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ నాయకులు యారాల రాంరెడ్డి, చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్, సంపెట అశోక్, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు యారాల నరసింహారెడ్డి, లక్ష్మాపురం మాజీ సర్పంచ్ కుంటపెల్లి సుధాకర్, దోమల బాలమల్లు, చిత్తలూరి వెంకటేశ్వర్లు, దొంతమల్ల వెంకన్న, కంచరి విజయ్, నల్లగంటి మల్లయ్య, పొదిల నరేష్, రెడ్డి బోయిన నాగరాజు, తొడుసు ఉమేష్, ఎర్రసాని లింగయ్య ,నరాల నరేష్,పత్తేపురం పరుశురాం,మల్లేపాక గోవర్ధన్, నరాల సాయికుమార్,నరాల సందీప్,ఇరుగు విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి టిఆర్ఎస్ నేత లక్ష 8 వేలు విరాళం

**పునర్నిర్మిస్తున్న శివాలయ నిర్మాణానికి లక్ష ఎనిమిది వేలు ఇచ్చిన సూరగౌని నిర్మల నిరంజన్ గౌడ్..**





**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మండలంలోని మాచినేని పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం టెంపుల్ నిర్మాణ ఖర్చుల నిమిత్తం సురగౌని నిర్మల నిరంజన్ గౌడ్ 108000 వేల రూపాయలు నగదు విరాళంగా ఇవ్వడం జరిగింది. అదే గ్రామానికి చెందిన వడ్ల నరసింహ చారి గారు ఇటీవల మరణించడం జరిగింది. అలాగే అతని కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన సురగౌని నిర్మల నిరంజన్ గౌడ్ ఈ కార్యక్రమంలో మాచినేనిపల్లి తాజా మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుందర్ నగర్ బస్తీ వాసులకు ఊరట

**త్రాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం**



**సుల్తాన్ బజార్, అక్షిత న్యూస్ :** సుందర్ నగర్ బస్తీలో త్రాగునీటిలో డ్రైనేజీ నీరు కలుస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కలుషిత నీరు సరఫరా అవుతుండటంతో అనారోగ్యాల బారిన పడతామన్న ఆందోళన బస్తీ వాసుల్లో వ్యక్తమైంది.

ఈ తీవ్రమైన సమస్యను బస్తీకి చెందిన నర్వ దాస్ నేరుగా స్థానిక ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్) దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపే సమస్య కావడంతో ఏఈ వెంటనే స్పందించారు.

సమస్యను పరిష్కరించేందుకు తక్షణమే సంబంధిత సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించారు. రంగంలోకి దిగిన సిబ్బంది, త్రాగునీటి పైపులైన్లలోకి డ్రైనేజీ జలాలు రాకుండా మరమ్మతులు పూర్తి చేసి పైపులైన్లను బాగుచేశారు. అధికారుల వేగవంతమైన చర్యలతో సుందర్ నగర్ బస్తీ వాసులకు శుభ్రమైన త్రాగునీరు అందుబాటులోకి రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నర్వ దాస్ చొరవను, తక్షణమే స్పందించిన అధికారుల పనితీరును బస్తీ ప్రజలు అభినందిస్తున్నారు.



## కాజిపేట్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కాజిపేట్,అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజిపేట్ కేంద్రంలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. 62, 63, 47 డివిజన్లకు చెందిన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముందుగా నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సామాజిక బాధ్యతగా స్థానిక ఆసుపత్రులలోని రోగులను పరామర్శించి, వారికి పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ సంకు నర్సింగరావు మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, స్వరాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన ధీశాలి కేసీఆర్ అని కొనియాడారు. ముఖ్యంగా దళిత, బహుజన వర్గాల సంక్షేమం కోసం ఆయన ఎనలేని కృషి చేశారని, ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాయిపల్లి గ్రామ యువకులను పరామర్శించిన సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి..



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కోడేరు మండలం నర్సాయిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీధర్, కుమ్మరి అంజి, యువకులు మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వెళ్లి వస్తున్న సమయంలో బస్సును ఢీ కొట్టి ప్రమాదం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కోడేరు గ్రామ సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి హాస్పటల్ దగ్గరికి వెళ్లి ఆ యువకులను పరామర్శించి మనోధైర్యం చెప్పి హాస్పిటల్ లో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను ప్రమర్శించారు.

## మహాదేవపూర్ గ్రామంలో విద్యుత్తు సమస్యల పట్ల పల్లెబాట

### గ్రామ సర్పంచ్ ఇమ్మడి సైదులు



**అచంపేట్ అక్షిత ప్రతినిధి:** బల్మూర్ మండల పరిధిలోని మహాదేవపూర్ గ్రామంలో మంగళవారం. గ్రామ సర్పంచ్ ఇమ్మడి సైదులు ఆధ్వర్యంలో గ్రామంలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ డి ఈ శ్రీదర్ , ఏ ఈ సుధాకర్ మరియు ఇతర ఉద్యోగులు గ్రామంలో ఉన్న అన్ని ఎలక్ట్రిసిటీ సమస్యలను గమనించి, నోటు చేసుకుని, త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇమ్మడి సైదులు , మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ , డిప్యూటీ సర్పంచి, వార్డ్ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు, యువకులు అందరూ పాల్గొన్నారు.

# పేట మున్సిపాలిటీపై బీజేపీ జెండా

### చైర్‌పర్సన్‌గా కొండా శ్వేత సత్య యాదవ్,వైస్ చైర్మన్‌గా మంజుల

### 13-11 తేడాతో విజయం

### ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి రామ్‌చందర్ నాయక్





**నారాయణపేట,అక్షిత ప్రతినిధి :** నారాయణపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి మున్సిపాలిటీ పాలనపై తన ఆధిపత్యాన్ని చాటింది. చైర్‌పర్సన్‌గా కొండా శ్వేతా సత్య యాదవ్,వైస్ చైర్మన్‌గా మంజుల ఎన్నికయ్యారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రత్యేక అధికారి రామ్‌చందర్ నాయక్ పర్యవేక్షణలో ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగింది. మున్సిపాలిటీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బీజేపీ నుంచి కొండా శ్వేతా సత్య యాదవ్‌ను 5వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర ప్రతిపాదించగా, 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ బలపరిచారు. అదే సమయంలో భారత జాతీయ కాంగ్రెస్ తరఫున 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్, 20వ వార్డు కౌన్సిలర్ శ్వేతను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా, 18వ వార్డు కౌన్సిలర్ గొల్ల రవి తేజ్ బలపర్చారు.

అనంతరం జరిగిన ఓటింగ్‌లో బీజేపీ అభ్యర్థి కొండా శ్వేతా సత్య యాదవ్‌కు ఎంపీ డీకే అరుణ ఎక్స్‌ఆఫిషియో సభ్యురాలిగా పాల్గొనడంతో పాటు 11 మంది బీజేపీ కౌన్సిలర్లు, 10వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ మద్దతుతో మొత్తం 13 ఓట్లు లభించాయి.కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఎక్స్‌ఆఫిషియో సభ్యురాలిగా, మరో 7 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఇద్దరు ఎంఐఎం, ఒక ఏఐఎఫ్‌బీ కౌన్సిలర్ మద్దతుతో మొత్తం 11 ఓట్లు వచ్చాయి.దీంతో 13?11 ఓట్ల తేడాతో కొండా శ్వేతా సత్య యాదవ్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి రామ్‌చందర్ నాయక్ అధికారికంగా ప్రకటించారు.

తదుపరి వైస్ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి 9వ వార్డు కౌన్సిలర్ మహేశ్, 11వ వార్డు కౌన్సిలర్ భాగ్యవతిని ప్రతిపాదించగా,18వ వార్డు కౌన్సిలర్ గొల్ల రవితేజ బలపరిచారు. బీజేపీ నుంచి 6వ వార్డు కౌన్సిలర్ మంజులను 1వ వార్డు కౌన్సిలర్ సత్య రఘుపాల్ ప్రతిపాదించగా, 5వ వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర బలపరిచారు.

ఈ ఎన్నికలోనూ బీజేపీ అభ్యర్థి మంజులకు ఎంపీ డీకే అరుణతో పాటు 11 మంది బీజేపీ కౌన్సిలర్లు, 10వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ మద్దతుతో మొత్తం 13 ఓట్లు లభించాయి.కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, 7 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఒక ఏఐఎఫ్‌బీ కౌన్సిలర్ చేతులెత్తగా ఇద్దరు ఎంఐఎం కౌన్సిలర్లు తటస్థంగా ఉన్నారు. దీంతో 13 ఓట్ల ఆధిక్యంతో మంజుల వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు ప్రత్యేక అధికారి ప్రకటించారు.

కాగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు భరత్, నారాయణమ్మ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు హాజరు కాలేదు.ఎన్నికల అనంతరం బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటూ, మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ప్రకటించారు.

# ప్రసవాల సంఖ్యను పెంచాలి

### మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.

మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, పర్వతగిరి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆరోగ్య ఉప కేంద్రంలోని రిజిస్టర్లను, మందుల స్టాక్, స్టోర్, మరుగుదొడ్లు, పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలలో అన్ని రికార్డులను సరిగా నిర్వహించాలని, మందుల స్టాక్ రిజిస్టర్ ను అప్డేట్





చేయాలని, గర్భిణీ స్త్రీలకు ప్రతినెల నిర్వహించే పరీక్షలను సక్రమంగా నిర్వహించి ప్రసవ సమయానికి ప్రసవం జరిగేలా చూడాలని చెప్పారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలను పెంచాలని, పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆస్పత్రిలోని మరుగుదొడ్లు తనిఖీ చేశారు. మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించిన సందర్భంగా ఆయా మందుల వివరాలను, వాటి అందుబాటును, అడిగి తెలుసుకున్నారు. కాగా ఆరోగ్య ఉప కేంద్రం భవనం పై పెచ్చులు ఊగుతూన్నాయని, మరమ్మతులు చేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి , డాక్టర్ కృష్ణవేణి,జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మెడికల్ అధికారి రామకృష్ణ, ఎంఎల్ హెచ్ పి ఊర్మిల, ప్రియదర్శిని, ఆశ, ఏఎన్ఎంలు, తదితరులు ఉన్నారు.

# శ్రీ గురులోక్ మాసంధ్ ప్రభు బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

## కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణ పేట,అక్షిత ప్రతినిధి: నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో ఏప్రిల్ 1 నుంచి 4 వరకు జరిగే శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు ( బావోజి) బ్రహ్మోత్సవాలకు అధికారులు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.నాలుగు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయ అవరణలో సంబంధిత శాఖల అధికారులు,ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ కు నోడల్ అధికారి పర్యవేక్షణలో అన్ని శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా వి.ఐ.పి మేనేజ్ మెంట్ జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. దేవాదాయ శాఖ పరంగా ఏం ఏర్పాట్లు చేశారని అడిగారు. ఆలయానికి, రథానికి కలర్స్ వేయిస్తున్నామని, మిగతా జాతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో తెలిపారు. జాతర కోసం తమ



శాఖ నుంచి మొత్తం 15 మంది ఉద్యోగులు సిబ్బందిని డిప్యూట్ చేయగా ప్రస్తుతానికి ఇద్దరు వచ్చి విధుల్లో చేరారని, మిగతా 13 మంది రెండు రోజుల్లో వస్తారని ఈ.వో తెలిపారు. గతేడాది మాదిరిగానే ఈ సారి ఆలయంలో సీసీ కెమెరాలు అమర్చుతామని ఈ. వో తెలపగా, పోలీసు శాఖ కోరినట్లు మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ పరంగా బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు నీటి వసతి కొరకు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎలాంటి ప్రాబ్లం లేకుండా చూడాలన్నారు. డోర్స్ తదితర దానికి సెప్టిక్ ట్యాంక్ మెయింటెనెన్స్ గ్రామపంచాయతీ వాళ్ళు చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎనిమిది వాకి టాకీలు కావాలని అధికారులు అడిగారు. దేవాదాయ శాఖ ఆర్ జె సి ఆధ్వర్యంలో క్యూలైన్లు ఏర్పాటు చేయాలని 20 మందిని నియమించి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని దేవాలయంలో లోపల డెకరేషన్ చేయాలన్నారు. డిపిఓ 3 పర్యాయాలు షిఫ్ట్ పద్ధతిన 500 మంది సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్వో ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేయాలని మూడు క్యాంపులు పెట్టాలని మొబైల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. రెండు ఫైర్ వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ మొబైల్ టాయిలెట్స్ బస్సు ట్యాంకర్ దగ్గర బట్టలు మార్చుకొనుటకు వెదురు తడకలతో తాత్కాలిక బాత్రూమ్ స్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరా కై 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేయాలని మొబైల్ ట్రాన్స్ఫార్మర్, లుస్ లైన్స్ లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. రవాణా సంస్థ వారు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. తాసిల్దార్ కొత్తపల్లి కంట్రోల్ రూమ్ చూడాలని మద్దూర్ ఎంపీడీవో జాతర అయిన తర్వాత కూడా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. బడ్జెట్ కొరకు దేవాదాయ శాఖ తయారు చేయాలని. రెగ్యులర్ ఈవో ఉండాలని దేవాలయ ఫౌండర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్ కోరినారు. ఎక్సైజ్ శాఖ రెండు మొబైల్ టీమ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ సీసీ కెమెరాలు బార్కెట్లు బందో బస్తు పార్కింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, డి. ఎస్. పి.లింగయ్య,ఆర్. డి. ఓ. రామచందర్ అధికారులు, సి.ఐ.ఎస్.ఐ.దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాజీ చైర్మన్ ఆఫ్ టెంపుల్ గోపాల్, గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో మైనారిటీ యువతకు
# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణలు

నిర్మల్, అక్షిత బ్యూరో, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించనున్నట్లు జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి ఆర్. మోహన్ సింగ్ తెలిపారు. ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ మతాలకు చెందిన అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మైనారిటీ యువతకు ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థుల నుంచి పలు కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.

**శిక్షణ కోర్సులు**

ట్యాలీ విత్ జీఎస్టీ, డిజిటల్ మార్కెటింగ్, అకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ ఆధారంగా), ఫైర్ & సేఫ్టీ విద్యార్హతగా ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ లేదా



డిగ్రీ (కోర్సును అనుసరించి) అర్హత ఉండాలని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. శిక్షణ కాలం మూడు నెలలు ఉండగా, పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని పేర్కొన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ఉపాధి లేదా ప్లేస్మెంట్ సహాయం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో పాటు అవసరమైన ధృవపత్రాల ప్రతులను జతచేసి తేదీ 20-02-2026లోపు జిల్లా మైనారిటీస్ వెల్ఫేర్ ఆఫీసర్, రూమ్ నం. ఈ3, నూతన కలెక్టరేట్ భవనం, నిర్మల్ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి ఆర్. మోహన్ సింగ్ విజ్ఞప్తి చేశారు.

## సహజసిద్ధ పద్ధతులతో చీడ, పీడల నివారణ





నడిగూడెం, అక్షిత న్యూస్: సహజసిద్ధ పద్ధతులతో చీడ, పీడ లను నివారించవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కిసాన్ సేవా రత్న డాక్టర్ మొలుగూరి గోపయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వల్లాపురం లో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత రబీ సీజన్ లో వరి పంట ఎదిగే, పిలకలు వేసే దశలో ఉందని, పొలం ఆరోగ్యవంతంగా పెరగాలంటే నీటి ద్వారా నేలకు జీవామృతం పారించాలన్నారు. అలాగే పంటకు నష్టం చేసే కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, ఉల్లికోడు, తాటాకు తెగులు ఆశిస్తే నీమాస్త్రం లేదా వేప గింజల ద్రావణం లేదా తూటి కాద ఆకు ద్రావణం పిచికారీ చేయాలన్నారు. అలాగే అగ్గి తెగులు, బాక్టీరియా ఆకు ఎండు తెగులు, ఆశిస్తే ఆవు మూత్రం పేడ ద్రావణం పిచికారీ చేయవచ్చన్నారు. ఈ పద్ధతులు ప్రతి రైతు ఒక అర ఎకరంలో కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ప్రతి ప్రకృతి సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు రైతులు పాల్గొన్నారు.

## మోడెం గురవమ్మ సైదిబాబు ను సన్మానించిన చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు



కోదాడ అక్షిత ప్రతినిధి: సీనియర్ కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ మోడెం గురవమ్మ సైదుబాబులను ఈరోజు ఎర్నేని నివాసంలో ఘనంగా సన్మానించారు నూతనంగా ఎన్నికైన ఎర్నేని బాబు కి మంగళవారం శుభాకాంక్షలు తెలియజేయుటకు వచ్చిన సందర్భం లో భాగంగా సైది బాబును సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా చైర్పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు మాట్లాడుతూ ఇతను ఓటు హక్కు వినియోగించుకున్న నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ, పలుమార్లు కౌన్సిలర్గా ఎన్నికై వార్డు ప్రజలకు అనేక సేవలందిస్తున్నందుకు శాలువా బొకేతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు



# సత్తుపల్లి గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా ఉండాలి

**సత్తుపల్లి మున్సిపల్ నూతన పాలక వర్గంతో మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి**

**మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు తెలిపిన సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో మంగళవారం రోజు ఉదయం రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి సారధ్యంలో సత్తుపల్లి నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ యం.డిరెహానా బేగం మరియు వైస్ చైర్మన్ బొంతు సుమలత తోపాటు మిగతా కౌన్సిలర్లను కూడా మంత్రి తుమ్మల అభినందించారు. కరీంనగర్ ఇంచార్జ్ మంత్రిగా ఉన్న తుమ్మల బిజీగా ఉన్నా సత్తుపల్లి ప్రచారానికి వచ్చి తమ తరఫున ప్రచారం నిర్వహించినందుకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు తుమ్మలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మరియు డాక్టర్ మట్టా రాగమయి కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతమైన సత్తుపల్లి పట్టణం ఎప్పుడూ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని ప్రజలకు మౌలిక వసతులను కల్పించాలని త్రాగునీరు, పారిశుద్ధ్యం, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. పదవులను బాధ్యతతో పనిచేస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు,చలసాని సాంబశివరావు ,గాదె చెన్నారావు,యుండి కమల్ పాషా,బొంతు వేణు,యండి.రహ్మత్ పాషా,నాగళ్ళ ప్రసాద్,సన్నీ,మహ్మద్ షరీఫ్,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయకులకు అన్నప్రసాద పంపిణీ ...



**నాగర్ కర్నూల్ ,అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతి నెలలో ఒకరోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.దత్త జయంతి,కార్తీక పౌర్ణమి, అమావాస్య,పౌర్ణమి ప్రత్యేక రోజులలో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మందికి రోగి సహాయకులకు అన్నప్రసాదం,స్వీట్లు పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మాఘ అమావాస్య పురస్కరించుకొని మంగళవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ నందకిషోర్,కవిత,అరుణ, సాయి ప్రకాష్, వెంకటయ్య,పద్మ,వెంకటేశ్వర రావు, గురునాథ్,హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వేముల గ్రామంలో శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**గ్రామీణ క్రీడలు మన సంస్కృతికి ప్రతీకలు: ఎమ్మెల్యే**

**బండలాగుడు పోటీల మొదటి విజేతకు రూ.1,10,116 నగదు బహుమతి అందజేత**



**జడ్చర్ల,అక్షిత న్యూస్:** మిడ్జిల్ మండలంలోని వేముల గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ శివాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో భాగంగా నిర్వహించిన బండలాగుడు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పోటీలను ప్రారంభించి రైతులను, యువతను ఉత్సాహపరిచారు. రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలు, సంప్రదాయాలు మన సంస్కృతికి ప్రతీకలని, వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన రైతు పోటీలలో మొదటి బహుమతిగా రూ.1,10,116/- నగదును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పెంట్లవెల్లిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**కెసిఆర్ పుట్టినరోజున హెల్త్ క్యాంపు ఏర్పాటు**



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెంట్లవెల్లి మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 72వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా ప్రజల సమక్షంలో ఘనంగా జరిగాయి. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో మెడికల్ హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కేసిఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేవరకు ఒక యుద్ధ వీరుల కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమేనా అనే అనుమానాల మధ్య.. ఒక్కడంటే ఒక్కడే తెలంగాణ వస్తది, అది బంగారు తెలంగాణగా మారుతదని నమ్మిండు ఉక్కు సంకల్పం కలిగిన ఆ ఒక్కడే.. కేసీఆర్ అని తెలియచేసారు. ఉద్యమాల తెలంగాణను పదేళ్లలోనే ఉజ్వల తెలంగాణగా, బంగారు తెలంగాణాగా, పాడిపంటల తెలంగాణగా మార్చి, దేశానికే తలమానికంగా నిలిపిన ధీరుడు మన కేసీఆర్ వారు అన్నారు. కాంగ్రెస్ 420 హామీలను నమ్మి మోసపోవద్దు ప్రజలకు పిలుపునిచ్చారు రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోని మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురజాల లక్ష్మీ జ్ఞాపకార్థం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం

**మహిళల ఆర్థిక సాధికారతకు మరో ముందడుగు**

**ఉచిత కుట్టు మిషన్ శిక్షణను అందరూ ఉపయోగించుకోవాలి**

**గురజాల గోపి**







**భద్రాద్రి కొత్తగూడెం,అక్షిత ప్రతినిధి:** స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆమె పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో, ఆయన తల్లి కీర్తిశేషులు గురజాల లక్ష్మి జ్ఞాపకార్థం ఈ ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిరుపేద మహిళలు స్వయం ఉపాధి సాధించి సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దినట్లు వివరించారు.నిష్ణాతురాలైన శిక్షకురాలి ఆధ్వర్యంలో మార్చి 8న శిక్షణ ప్రారంభం కానుంది. ఆసక్తి గల మహిళలు ఆధార్ కార్డు , ఒక ఫోటోతో ఫిబ్రవరి 25 నుండి మార్చి 5వ తేదీ లోగా స్థానిక రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు.మూడు నెలల పాటు కొనసాగే ఈ శిక్షణ అనంతరం పాల్గొన్న వారికి సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. స్థానిక నిరుపేద మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని నిర్వాహకులు కోరారు.